డ్వాక్రా మహిళల జీవితాల్లో వెలుగులు

- అట్టహాసంగా వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు
- 17,115 మంది మహిళలకు రూ.13.81 కోట్ల మెగా చెక్కు అందజేత


మెగా చెక్కు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ సమన్వయకర్త టిఎన్.దీపిక, పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ


కార్యక్రమానికి హాజరైన మహిళలు

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు డ్వాక్రా మహిళలకు నాలుగో విడత ఆసరా నిధులు విడుదల చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపారని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయ కర్త టిఎస్.దీపిక, పార్లమెంట్ సమన్వయకర్త జే శాంతమ్మ పేర్కొన్నారు. స్థానిక ఎంజీఎం గ్రౌండ్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆసరా వారోత్సవాలు అట్టహాసం నిర్వహించారు. పురం మున్సిపాల్టీలో 17,115 మంది మహిళలకు రూ.13.81 కోట్ల మెగా చెక్కు అందజేశారు. పార్లమెంట్ సమన్వయకర్త జే శాంతమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జగనన్న పెద్దకొడుకులా నిలిచి అన్ని రకాలుగా ఆదుకుంటున్నారన్నారు. జగనన్న పాలన దేవుడి దీవెనలతో సుభిక్షంగా సాగుతోందన్నారు. చంద్రబాబు పాలనలో అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ చేస్తానని నమ్మించి మోసం చేసి డ్వాక్రా సంఘాలను కుదేలు చేశారన్నారు. చంద్రబాబు అధికారం చేపడితే ఏటా కరువు కాటకాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జగనన్న పాలనలో కరువు ఛాయలు కనిపించడం లేదన్నారు. అక్కచెల్లెమ్మలకు దేవుడిచ్చిన అన్నయ్యలా ప్రతీది ఆడపడుచుల పేరిటనే అందిస్తున్నారన్నారు.

జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే..

నియోజకవర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక మాట్లాడుతూ జగనన్న చెప్పాడంటే తప్పకుండా చేస్తారన్నారు. ఎన్నికల హామీ మేరకు నాలుగో విడత ఆసరా నిధులు విడుదల చేశారన్నారు. పసుకు కుంకుమ పేరుతో చంద్రబాబు మహిళలకు శఠగోపం పెట్టారని, నీతి నిజాయితీ విశ్వసనీయత లేని చంద్రబాబును రానున్న ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మున్సిపాల్టీ పరిధిలోని 17,115 మంది డ్వాక్రా గ్రూపు మహిళలకు రూ.13.81 కోట్లు జమ చేశామన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పథకాలు సేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రజలకు జగనన్న చేస్తున్న మేలును చూసి ఓర్వలేని చంద్రబాబు, అతని తోక పార్టీలు కుట్రలు, కుతంత్రాలతో వలంటీర్ వ్యవస్థపై విమర్శలు చేస్తున్నారని చెప్పారు. నాడు చంద్రబాబు పాలన నేడు జగనన్న పాలన తేడా గమనించి మళ్లీ జగనన్నకు పట్టం కట్టి మరింత అభివృద్ధి దిశగా నడుద్దామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో మహిళలకు ఎనలేని ప్రోత్సాహం అందించారన్నారు. మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యమన్నారు. ఈసందర్భంగా డ్వాక్రా మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చౌళూరు మధుమతిరెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఈరలక్కప్ప


ఎస్పీని కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

మడకశిర: జిల్లా కేంద్రం పుట్టపర్తిలో గురువారం మడకశిర వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

మడకశిర: వైఎస్సార్‌సీపీ మడకశిర నియోజకవర్గ నాయకులు గురువారం పట్టపర్తిలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని కలిశారు. పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు, రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, శివకుమార్, వాగేష్ తదితరులు ఎస్పీని కలిసి పలు అంశాలపై చర్చించారు.

తాగునీటి సమస్య రాకుండా చూసుకోండి

మడకశిరరూరల్: మడకశిర నియోజవర్గంలో వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాన్వికుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జెడ్పీటీసీలకు సూచించారు. గురువారం మడకశిర, గుడిబండ జెడ్పీటీసీలు సరోజమ్మ, భూతరాజు బుధవారం రాత్రి ఆనంతపురం జిల్లాకు విచ్చేసిన మంత్రిని పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప, జెడ్పీటీసీలు, నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలు, తాగునీటి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మడకశిర నియోజకవర్గంలో 20 కొత్త బోర్లు మంజూరు చేయాలని మంత్రి జిల్లా పరిషత్ సీఈఓకు ఫోన్ ద్వారా చెప్పగా ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారని జెడ్పీటీసీలు తెలిపారు.

ఆరోగ్యం కాపాడుకోవాలి


ఆరోగ్య చైతన్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కళాకారులు


పావగడ: గ్రామీణ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానిక సిద్ధార్థ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి వి ఎస్ నాగేశ్ సూచించారు. ఈ సందర్భంగా బీకే హళ్లి, నాగలమడక గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఆరోగ్య చైతన్య కార్యక్రమాలలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించు కోడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించిందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్థానిక కళాకారులు వీధి నాటకాలు, హాస్య భరిత వినోద కార్యక్రమాలు ప్రదర్శించి ప్రజల్లో ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించారు. టీహెచ్‌ఓ తిరుపతయ్య, దొడ్డహళ్ళి పీహెచ్‌ఓ నాగేశ్, పీడీఓలు హనుమంతరాయ, ముత్యాలు, ఆశా కార్యకర్తలు బీమేశ్వరి, ఓబమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి ఉత్సవాలు


కాషాయ పతాకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

పావగడ: దావణగెరె జిల్లా హరిహర తాలూకా రాజనహళ్లిలోని మహర్షి వాల్మీకి గురు పీఠంలో వాల్మీకి ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహాన్ని గ్రామం నుంచి పెద్ద ఎత్తున ఊరేగింపుతో గురు పీఠానికి తరలించి ధ్వజారోహణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్మీకి ప్రసన్నానంద మహాస్వామి జీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం జరిగే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన కేంద్రీయ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. తేజస్వీ కట్టిమనికి వాల్మీకి రత్న ప్రశస్తి అందించనున్నారు.

రికార్డులు పక్కాగా నిర్వహించాలి


విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఎంఈఓలు లక్ష్మీదేవి, శేషాచలం

పరిగి: అన్ని పాఠశాలల్లో రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఎంఈఓలు లక్ష్మీదేవి, శేషాచలం ఉపాధ్యాయులకు సూచించారు. శ్రీరంగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డులు, విద్యార్థుల అటెండెన్స్, మెయింటెనెన్స్ రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల వర్క్ బుక్‌లను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయండి


మడకశిరలో కౌన్సిలర్లతో సమావేశమైన పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప

- సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప కోరారు. గురువారం పట్టణంలో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర్వలోనే పార్లమెంట్, అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలను పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. ముఖ్యంగా మడకశిరలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ గాలి వీస్తోందని, ప్రజలు వైఎస్సార్‌సీపీ పక్షాన ఉన్నారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, జీబీ శివకుమార్, పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, కౌన్సిలర్లు బలరామ్, రమేష్, సతీష్‌రెడ్డి, సిద్ధప్ప, సుధాకర్‌నాయక్, లక్ష్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మడకశిర కమిషనర్ మృతిపై సంతాపం:

మడకశిర మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన ప్రభాకర్‌రావు మృతికి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు తీవ్ర సంతాపాన్ని తెలిపారు. మృతుడి ఆత్మశాంతికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆయన మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.

జగనన్న పాలనపై ప్రజల సంతృప్తి


సంక్షేమల లబ్ధిని వివరిస్తున్న టిఎస్.దీపిక, కౌన్సిలర్లు

హిందూపురం: జగనన్న పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక అన్నారు. ముద్దిరెడ్డిపల్లి (పాతూరు) 38వ వార్డులో గురువారం సాయంత్రం కౌన్సిలర్ రాధమ్మతో కలిసి ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా సమన్వయకర్త టిఎస్.దీపిక కుల మత రాజకీయ బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు హారతులతో స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారంటే ప్రజల్లో జగనన్న పాలన పట్ల నమ్మకం, సంతోషం కనిపిస్తోందన్నారు. జగనన్నే 2024లో కూడా అధికారంలోకి రావాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని, అలాగే హిందూపురంలో కూడా వైఎస్సార్‌సీపీని గెలిపించి అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు వెళ్తామని కోరారు.

ఎన్నికలు వస్తే కాని 'పురం' గుర్తుకురాదు

ఎన్నికలు వస్తే కాని బాలకృష్ణకు హిందూపురం గుర్తుకు రాదని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక అన్నారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉంటున్న బాలకృష్ణ ఓట్లు వేయించుకుని ప్రజలకు కనిపించకుండా పోయి షూటింగ్‌లకు పరిమితయ్యే నాయకులం కాదన్నారు. ఎన్నికలు వస్తే కుటుంబ సమేతంగా వచ్చి ప్రజలపై ఎనలేని ప్రేమ చూపిస్తూ నటించే నాయకులం కాదన్నారు. నిరంతరం స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రాచపల్లి మహేంద్రనాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆసిఫ్, శివ, రామచంద్ర, జయప్ప,గిరి, మల్లికార్జున గౌడ్, ఇర్షద్ అహ్మద్, హబీబ్, మస్తక్, అయూబ్ బేగ్, నాయకులు నాగరాజు, మణి నాగరాజు, గుడ్డం దాదు, లక్ష్మి మహేష్ గౌడ్, కిరోసిన్ బాబు, షఫీ, జేసీఎస్ కన్వీనర్ శివ శంకర్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు కవిత, చాంద్ బాషా, మల్లికా భాను, ఇలియాజ్, దాదు, నారాయణ స్వామి, మనోహర్, నాగరాజు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రాంమూర్తి, జేసీఎస్ మైనారిటీ కన్వీనర్లు షాజహాన్, భాను, నాయకులు మస్తాన్, తిమ్మారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మురళి, రాము, ఆసిఫ్, ఇమ్రాన్, ఇనాయత్, శంశీర్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, ముద్రరంగప్ప, నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర తాలుకా ఉద్యోగుల సంఘం ఏర్పాటు


తాలుకా ఉద్యోగుల సంఘం కమిటీ సభ్యులు

మడకశిర: పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో గురువారం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాలుకా ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా నారాయణ రెడ్డి, గోవిందప్ప, పరిశీలకులుగా అబ్దుల్‌ఖాదర్ వ్యవహరించారు. జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తాలుకా అధ్యక్షుడిగా భూతేగౌడ్, అసోసియేట్ అధ్యక్షుడిగా నరేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, హుసేన్‌బీ, మహమ్మద్ హుసేన్, త్యాగరాజు, నాగరాజునాయక్, అంజినేయులు, చంద్రశేఖర్, కార్యదర్శిగా రామ్‌ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నటరాజ్, సంయుక్త కార్యదర్శులుగా రాధమ్మ, శకుంతలమ్మ, ముకేష్, సికిందర్ బాషా, రమేష్, యువరాజ్, ఈరేష్, కోశాధికారిగా వేణుగోపాల్ ఎన్నికయ్యారు.

భావితరాల భవిష్యత్తుకు జగనన్న బాటలు


టీ షర్టులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు టిఎస్.దీపిక, శాంతమ్మ

హిందూపురం: సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక, పార్లమెంట్ సమన్వయకర్త జే శాంతమ్మ అన్నారు. పట్టణంలోని ఎస్‌డీజీఎస్ కళాశాలలో వైఎస్సార్‌సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పోనుగంటి చైతన్య ఆధ్వర్యంలో విద్యార్థులకు జగనన్న కాలేజీ కెప్టెన్స్ టీ షర్టులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే పురోభివృద్ధి సాధ్యమని నమ్మకంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టారన్నారు. పేద విద్యార్థులకు పూర్తిస్థాయి ఫీజు రీయంబర్స్‌మెంట్ అందించి ఉన్నతచదువులను అందుబాటులోకి తెచ్చారన్నారు. చదువుకు పేదరికం అడ్డుకారాదనే సమోన్నత ఆశయంతో ముఖ్యమంత్రి అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెనతో పాటు నాడు-నేడు వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. విద్యారంగంలో జగనన్న చేపట్టిన సంస్కరణలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవ, జాయింట్ సెక్రటరీ అమర్‌నాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు కదిరేష్, ఎస్‌డీజీఎస్ కాలేజ్ సెక్రటరీ బైసాని రాంప్రసాద్, జిల్లా నేతలు రామకృష్ణారెడ్డి, నవీన్, మణి, రాజు, గురుబాషా, సకీబ్, ఫయాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లేస్కూల్స్‌పై చర్యలు తీసుకోండి

హిందూపురం టౌన్: పట్టణంలో అనుమతులు లేకుండా నడుపుతున్న ప్లే స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నేత బాబావలి, ఏఐఎస్ఎఫ్ నేత చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం డీఈఓ మీనాక్షిని స్థానిక ఎంఈఓ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్లే స్కూల్స్ సబ్ బ్రాంచ్‌లను పట్టణంలో ఏర్పాటు చేసుకుని ఒక్కో విద్యార్థి నుంచి రూ.35 వేల నుంచి రూ.40 వేల దాకా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారన్నారు. దానితోపాటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి ఇక్కడే కొనాలని నిబంధన పెట్టి మరో రూ.15 వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు.

విజయమే లక్ష్యంగా పని చేయండి


పుట్టగుండ్లపల్లిలో పర్యటిస్తున్న చరణ్‌రెడ్డి

గోరంట్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నేత చరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పుట్టగుండ్లపల్లి, పుట్టగుండ్లపల్లి ఎస్సీ కాలనీల్లో చరణ్ రెడ్డి పార్టీ ముఖ్యనాయకుల ఆహ్వానం మేరకు పర్యటించారు. ఈసందర్భంగా పుట్టగుండ్లపల్లి, ఎస్సీకాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ తగు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలే జయరాంనాయక్, జిల్లా స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యుడు గంపల వెంకటరమణారెడ్డి, నార్సింపల్లి మాజీ సర్పంచ్ శివారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్‌సాహెబ్, బూదిలి సొసైటీ అధ్యక్షుడు రఘురామిరెడ్డి, స్థానిక నాయకులు వెంకటశివారెడ్డి, గంపల రామ్మోహన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, జయప్ప, గంగప్ప, పడిగి జయచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అనర్థదాయకం


మాట్లాడుతున్న మహిళా పోలీస్ పుష్పలత

గుడిబండ: బాల్య వివాహాలు అనర్థదాయకమని వక్తలు పేర్కొన్నారు. గురువారం గుడిబండ కిరికెర కేజీబీవీ పాఠశాల ఆవరణలో ఆర్డీటీ, స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీటీ టీం లీడర్, చైల్డ్ కోఆర్డినేటర్ ఆదినారాయణ అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలనపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మావతి, మహిళా పోలీస్ పుష్పలత, టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలబాలికలను సమాన భావనతో చూడాలన్నారు. యుక్త వయస్సు రాకముందే వివాహాలు చేయడం వల్ల మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రసవ సమయంలో తల్లీబిడ్డ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21ఏళ్లు నిండిన తర్వాతనే తల్లిదండ్రులు వివాహం జరపాలన్నారు. యుక్త వయస్సు రాకముందు పెళ్లి చేస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన, హాజరైన వారూ శిక్షార్హులన్నారు. తర్వాత గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. బాలికలకు ఏమైన సమస్యలు ఎదురైనప్పుడు టోల్‌ఫ్రీ నంబర్లు 1098, 100, 112తో పాటు ఐసీడీఎస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. కేజీబీవీ ఎస్ఓ లక్ష్మీ, ఉపాధ్యాయులు శ్యామల, భారతి, మహాదేవి, లక్ష్మీ, శారద, శశికళ, రత్నమ్మ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడా... టీడీపీ కార్యకర్తా!


ఎమ్మెల్యే వెంట ఉన్న ఉపాధ్యాయుడు రంగారెడ్డి

చిలమత్తూరు: మండలంలోని వడ్డిపల్లిలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రంగారెడ్డి టీడీపీ కార్యకర్తలా వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో టీడీపీ మండల కన్వీనర్‌గా పని చేసిన ఆయన సీఎం జగన్ నిర్ణయంతో ఉపాధ్యాయుడిగా పోస్టింగ్ వచ్చింది. అయితే ఆయన పాఠశాల కన్నా టీడీపీ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటున్నారు. బాలకృష్ణ వచ్చిన ప్రతిసారి సెలవు పేరుతో పాఠశాల మానేసి టీడీపీ నేతగా చలామణి అవుతున్నాడు. రాజకీయ నేతగా అనుభవం ఉండడంతో అధికార యంత్రాంగంను మేనేజ్ చేసుకుంటు ఇలా టీడీపీ కార్యక్రమాల్లో యథేచ్ఛగా పాల్గొంటున్నాడని ప్రజలు విమర్శిస్తున్నారు. రంగారెడ్డిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

రెండిళ్లలో చోరీ

పరిగి: మండల కేంద్రంలోని రెండిళ్లలో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ నరేంద్ర తెలిపిన వివరాలు.. సాయినగర్‌కు చెందిన మారుతీప్రసాద్ బెంగళూరులో ఓ ఉద్యోగం చేస్తున్నాడు. ఆయన భార్య పుట్టింటికి వెళ్లడంతో పరిగిలోని తన నివాసంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చొరబడి ఇంటికి ఉన్న తాళాలను పగలగొట్టారు. అనంతరం లోపలికి వెళ్లి బీరువాలో దాచి ఉంచిన 3 తులాల బంగారు ఆభరణాలతో పాటూ రూ. 6,500 నగదును దోచుకెళ్లారు. మండల కేంద్రంలో మరో ఇంటిలో రూ.10 వేలు ఎత్తుకెళ్లారు. గురువారం క్లూస్ టీం ఇళ్లలో ఆధారాలు సేకరించింది. బాధితుడు మారుతీప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కొనసాగిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ

లేపాక్షి: మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల్లో గురువారం ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. తహసీల్దార్ బాలనరసింహులు మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 254 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు.

యాత్ర-2 సినిమా తిలకించిన మంత్రి ఉషశ్రీ చరణ్

పెనుకొండ: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంపై చిత్రించిన యాత్ర -2 సినిమాను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పట్టణంలోని వెంకటేశ్వర టాకీస్‌లో గురువారం తిలకించారు. మంత్రి భర్త చరణ్‌రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు వెంకటరత్నం, గంపల వెంకటరమణారెడ్డి, గోరంట్ల జెడ్పీటీసీ పాలేజయరాం నాయక్, గోపాలరెడ్డి, తిరుపాల్‌నాయక్, పద్మనాభరెడ్డి తదితరులు సినిమాను వీక్షించిన వారిలో ఉన్నారు.

నేడు మంత్రి మండల స్థాయి సమీక్ష

రొద్దం: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల మంత్రి ఉషశ్రీచరణ్ మండల స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, రేషన్ డీలర్లు, వలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు హాజరుకావాలని మంత్రి కార్యాలయ వర్గాలు కోరాయి.

పరిగి: స్థానిక బీరప్ప కల్యాణ మంటపంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ మండల స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, క్షేత్ర స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖలలో పని చేస్తున్న సిబ్బంది హాజరు కావాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

రొళ్ల: కె.బ్యాడిగెర గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎంఈఓ శ్రీధర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో కిటికీలు, వాకిళ్లు, తాగునీటి సౌకర్యం, ప్రహరీ, విద్యుత్ సౌకర్యం వంటి ఇతరాత్ర సదుపాయాలపై ఆయన ఆరా తీశారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 32 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో పూర్తిస్థాయి మౌళిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఆయన ఎల్‌కేపల్లి వద్రహట్టి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన భోజనాన్ని పిల్లలకు వడ్డించాలన్నారు. పిల్లలకు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూడాలన్నారు.

'సర్వేయర్‌కు డబ్బు ఇవ్వనిదే పని జరగదు'

హిందూపురం టౌన్: మండల సర్వేయర్‌కు డబ్బు ఇవ్వనిదే పని చేయడం లేదని కొట్నూరుకు చెందిన రైతు అంజినప్ప వాపోయారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎదుట రైతు తన గోడు వెళ్లబోసుకున్నాడు. కొట్నూరులో సర్వే నంబర్ 201- 7 లెటర్‌లో రైతు అంజినప్ప చెందిన స్థలాన్ని సర్వే చేయమని రెండేళ్లుగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నాడు. సెంటుకు రూ.1000 చొప్పున లంచం తీసుకుని నా పక్కన ఉన్న స్థలం వ్యక్తితో మూడు సెంట్లకు మూడు వేలు తీసుకున్నాడన్నారు. అర్జీలు పెట్టినప్పటికీ సర్వేయర్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ శివప్రసాదరెడ్డి తాను ఇటీవలే బాధ్యతలు చేపట్టానని, విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ నేత దాతృత్వం

గోరంట్ల: నాయీ బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ కోసం వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత గంపల వెంకటరమణారెడ్డి ఐదు సెంట్ల స్థలాన్ని విరాళంగా అందజేశారు. ఈమేరకు గురువారం స్థలాన్ని అప్పగించారు. ఈసందర్భంగా నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు నాగరాజు, నాగభూషణం, మహేష్, బాల, నారాయణస్వామి గంపల వెంకటరమణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జూదరుల అరెస్ట్

అగళి: పూలపల్లి కొత్త కాలనీ సమీపంలో గురువారం పేకాట ఆడుతున్న 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.9,430 నగదు, మూడు ద్విచక్రవాహనలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు.